VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 12-01-2024 సంపుటి: 06 సంచిక: 124 పేజీలు: 8 వెల: రూ 3-00

## 'జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శం



**ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందచేత దేశానికి దిక్సూచిగా నిలిచిందన్న సిఎం జగన్**



అమరావతి,జనవరి11( 'జగనన్న తోడు' పథకం దేశానికే ఆదర్శమని.. నిరుపేద చిరు వ్యాపా రులు, హస్త కళాకారులు, సంప్రదా య చేతి వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుందని సీఎం జగన్ చెప్పారు. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణం సున్నా వడ్డీకే అందిస్తున్నామని, రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఇతరులపై ఆధారపడకుం డా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 16,73,580 చిరువ్యాపా రులకు వడ్డీ చెల్లించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 87.13 శాతం అక్కచెల్లెమ్మలు లబ్ది పొందారని, ఇది మహిళా సాధికార తలో మరో విప్లవమని పేర్కొన్నారు. 'దేశానికే ఈ కార్యక్రమం దిక్సూచిగా నిలిచింది. దేశం మొత్తం మీద పీఎం స్వనిధి పథకం కింద 58.63 లక్షల మందికి రుణాలు ఇస్తే.. రాష్ట్రంలోనే 16.74 లక్షల మంది ఉన్నారు. కేంద్రం రూ.10,220 కోట్లు ఇస్తే మన రాష్ట్రంలో రూ.3,337 కోట్లు ఇచ్చాం.' అని సీఎం పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎనిమిదో విడత 'జగనన్న తోడు' పథకం కింద నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మొత్తం 16,73, 576 మంది లబ్దిదా రుల్లో ఈ విడత లో వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద 5.81 లక్షల మంది లబ్దిదా రులకు రూ.13.64 కోట్లు చెల్లించనున్నారు. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. 3.95 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, అంతకు పైన కలిపి రూ.417.94 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అంది స్తోంది. మొత్తంగా రూ.431.58 కోట్లను లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అన్ని రాష్ట్రాలు కలిపి కేంద్రం ఇచ్చే 7 శాతం రుణాలు ఇస్తుంటే.. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్డీ రూపంలో రూ.88 కోట్లు చెల్లించి నట్లు జగన్ తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ వల్లే ఇది సాధ్యమైందని ఉద్ఘాటించారు. పారద ర్శకంగా రుణాలు ఇప్పించగలుగుతున్నామని, అదే విధంగా వాళ్ల రుణాలు చెల్లించేలా ఈ వ్యవస్థ ఉపయోగపడిందని అన్నారు. రుణాల రికవరీ 90 శాతం పైగానే ఉందని తెలిపారు. నాలుగున్నరేళ్లలో గొప్ప అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. ఇంకా ప్రజలకు మంచి చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు, హస్త కళాకారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారు వారి కాళ్ల మీద నిలదొక్కుకునేలా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. ఒక్కొక్కరికి ఏటా రూ.10 వేల రుణాన్ని సున్నా వడ్డీకే ఇస్తుంది. రుణాలను సకాలంలో చెల్లించిన వారికి ఏడాదికి మరో రూ.1000 చొప్పున జోడిస్తూ రూ.13 వేల వరకూ వడ్డీ లేని రుణాన్ని అందిస్తున్నారు. 8వ విడతగా రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటి వరకూ వడ్డీ లేని రుణాలు రూ.3,373.73 కోట్లు అందించారు.

## 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

**మణిపూర్‌లో మొదలు..ముంబైలో ముగింపు**

న్యూఢిల్లీ,జనవరి11( : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర జనవరి 14న మణిపూర్ నుంచి ప్రారంభం కానుందని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా కొనసాగి ముంబయిలో ముగుస్తుందన్నారు. ఈ క్రమంలో యాత్రలో భాగంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ స్థానాలను కవర్ చేయనున్నట్లు చెప్పారు. ఈ యాత్ర కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. అంతేకాదు ఈ యాత్రలో భాగంగా దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలను ప్రస్తావించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు దేశంలో యువత ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక



ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని శమా అహ్మద్ ఆరోపించారు. మరోవైపు నిత్యావసరాల ధరలతోపాటు ఇంధన ధరలు కూడా భారీగా పెరిగిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతూ సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి విమర్శించారు. దీంతోపాటు పలు చోట్ల ఆదివాసీ, అల్ప వర్గాల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హాయాంలో మహిళలపై జరిగిన దాడులకు న్యాయం జరగడం లేదని ఎద్దేవా చేశారు. అంతేకాదు ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇక బ్రిజ్ భూషణ్ విషయంలో ఆధారాలతో సహా తప్పిదాలు జరిగినట్లు ఫిర్యాదులు అందినా కూడా ఇప్పటివరకు అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని శమా అహ్మద్ ప్రశ్నించారు.


## మా కుటుంబంలో దశాబ్దాలుగా విభేదాలు

**ఇంతకాలం నేను సర్దుకుంటూ వచ్చా**
**విజయవాడలో ఎవరిని నిలబెట్టినా గెలుస్తారు**
**కేశినేని చిన్ని సంచలన వ్యాఖ్యలు**



విజయవాడ,జనవరి11( : టీడీపీకి రాజీనామా చేసిన ఎంపీ కేశినేని నాని వైసీపీలో చేతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ తనకు సీటు ఇస్తే విజయవాడ ఎంపీగా గెలచితీరుతానని అంటున్నారని, అలాగే టీడీపీ తరఫున కేశినేని చిన్నికి సీటు వస్తే అన్నాదమ్ములు ఇద్దరూ పోటీ పడతారా అన్న ప్రశ్నకు సమాధానంగా చిన్ని మాట్లాడుతూ.. తెలుగుదేశం తరఫున చంద్రబాబు నాయుడు ఒక కార్యకర్తను నిలబెట్టినా లక్షన్నర ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేశినేని నాని, జగన్.. ఎవరన్నా కానీ.. ఇక్కడ ఏడు నియోజకవర్గాలను టీడీపీ కైవశం చేసుకుంటుందన్నారు. కేశినేని నాని అహంకారంతో గొడవపడి అందరినీ దూరం చేసుకున్నారని చిన్ని అన్నారు. తాను మాత్రం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. తన సోదరుడు చాలాసార్లు విమర్శలు చేశారని, అయినా తాను ఎప్పుడూ విమర్శించలేదని అన్నారు. తన భార్యపై ఒక స్టిక్కర్ చేసి పెట్టారని, ఒక ఎంపీగా ఆయన చేయవచ్చా? అని ప్రశ్నించారు. చాలా సార్లు మీడియాతో రకరకాలుగా తనపై, తన కుటుంబంపై అవమానం చేస్తూ మాట్లాడారని.. అయినా తాను ఏ రోజూ మాట్లాడలేదని కేశినేని చిన్ని పేర్కొన్నారు. ఎంపీ కేశినేని నాని ఎన్ని అంటున్నా 1999 నుంచి తానే సర్దుకుపోతూ వచ్చానని ఆయన సోదరుడు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తమ కుటుంబంలో అప్పటి నుంచి కలహాలు ఉన్నాయని.. వాటితో తెదేపాకు, అధినేత చంద్రబాబుకు సంబంధమేంటని ప్రశ్నించారు. బుధవారం సీఎం జగన్‌ను కలిసిన అనంతరం కేశినేని నాని విమర్శలు చేసిన నేపథ్యంలో చిన్ని స్పందించారు. మా కుటుంబంలో దశాబ్దాలుగా సమస్యలు ఉన్నాయి.

## ఎపి విభజన కారకుడు చంద్రబాబు



**2008లోనే తెలంగాణకు అనుకూలంగా లేఖ**
**హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న వ్యక్తి**
**ఆర్థిక పరిస్థితి అప్పటికన్నా ఇప్పుడే మెరుగు**
**అయినా ప్రభుత్వంపై బాబు బురదజల్లే యత్నం**
**మండిపడ్డ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

అమరావతి,జనవరి11 : రాష్ట్రంలో వైసీపీ మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు చంద్రబాబేనని ఫైర్ అయ్యారు. 2008లో తెలంగాణ ఏర్పాటుకు లేఖ రాశాడు చంద్రబాబు.. ఏపీకి స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ పోవటానికి చంద్రబాబు కారణం కాదా అని అన్నారు. హోదా వద్దు ప్యాకేజీ చాలు అని ఎందుకు అన్నారని నిలదీసిన ఆయన.. ప్రత్యేక ప్యాకేజీ కూడా సాధించుకోలేక పోయారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పు జనాభా ప్రకారం, ఆస్తులు లొకేషన్ బట్టి విభజన చేస్తే చంద్రబాబు ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బుగ్గన మండిపడ్డారు. ఇకపోతే ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని ప్రశ్నించారు. ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వ పాలనలో అప్పు 22 శాతం పెరిగింది. టీడీపీ హాయంలో రూ,2,71,797 కోట్ల అప్పులు చేశారు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లలో 12 శాతం మాత్రమే అప్పులు జరిగాయి. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయి. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. అప్పులపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రెవెన్యూ ఆరు శాతం కాగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 16.7 శాతం రెవెన్యూ రాబడి వచ్చిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందనే ఓపీఎస్ కేంద్రం వెనక్కి వెళ్లిందని బుగ్గన తెలిపారు. కోవిడ్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇబ్బంది అయ్యిందన్నది వాస్తవం అన్నారు బుగ్గన.. కానీ, పెండింగ్ బిల్స్ 1,90 వేల కోట్లు ఉన్నాయని ఎవరు చెప్పారు మీకు? అని ప్రశ్నించారు. ఆర్బీఐ విడుదల చేసిన డాక్యుమెంట్ లో 15 ఏళ్ల డేటా ఉంటుంది.. టీడీపీ హయాంలో వార్షిక అప్పు 22 శాతం ఉంటే.. మా ప్రభుత్వంలో 12 శాతమే అన్నారు. ఆర్బీఐ, ఆర్థిక శాఖ, బ్యాంకులకు తెలియకుండా అప్పులు చేయటం సాధ్యం అవుతుందా? అని ప్రశ్నించారు. స్థూల ఉత్పత్తిపై టీడీపీ హయాంలో అప్పు 2,59,000 కోట్లు.. అంటే 7 శాతం నిష్పత్తి.. మా ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 2,26,000 కోట్ల అప్పు.. నిష్పత్తిలో 5.6 శాతమే అన్నారు.

## షర్మిల తెలంగాణ వాసి..

**ఎపిలో పదవి ఎలా కట్టబెడతారు**
**కాంగ్రెస్ అధిష్టానానికి**
**హర్షకుమార్ ప్రశ్న**

రాజమండ్రి,జనవరి11( : ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ పదవీని ఇటీవల పార్టీలో చేరిన వైఎస్ షర్మిలకు ఇచ్చే అవకాశం ఉండడంతో అప్పులే పెదవి విరుపులు మొదలయ్యాయి. పార్టీలో చేరే సమయంలో హైకమాండ్ పెద్దలు మాట ఇచ్చారని ప్రచారం జరిగింది. అయితే షర్మిలకు పార్టీ అధ్యక్ష పదవీ ఇవ్వొద్దని కొందరు నేతలు అంటున్నారు. ఏపీ కాంగ్రెస్‌లో రెబల్, మాజీ ఎంపీ హర్షకుమార్ ఈ నిర్ణయాన్ని బహిరంగంగా వ్యతిరేకించారు. 'షర్మిల తెలంగాణకు చెందిన వారు. ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం లేదు. ఇక్కడ పార్టీ పగ్గాలు అప్పగించడం సరికాదు. తెలంగాణ కోడలు అయినందున ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను ఇవ్వొద్దని హర్షకుమార్ స్పష్టంచేశారు. అతని వ్యాఖ్యలపై ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ స్పందించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌ను గద్దె దింపేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని హర్షకుమార్ అంటున్నారు.

## చంద్రబాబుకు హైకోర్టులో భారీ ఊరట

**రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో**
**ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు**
**మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఎఎస్ శ్రీనరేష్‌కు బెయిల్**

అమరావతి,జనవరి10( : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. బుధవారం నాడు హైకోర్టులో చంద్రబాబుపై ఉన్న మూడు కేసులపై విచారణ జరిగింది. ఈ విచారణలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసులల్లో ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనరేష్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్స్ సిద్ధార్థ లూథ్ర.. దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత.. మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది. ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది. ఇక, ఐఆర్ఆర్, మద్యం కేసు, ఇసుక కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ కేసులు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఈ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై గతంలో హైకోర్టు విచారణ జరిపి తిరస్కరించింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. అయితే క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇవవాల్సి ఉన్నందున విచారణ జరగడం లేదు. కానీ ఆ కేసులో అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది. సీఐడీ తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కుట్ర పూరితమని ..ఒక్క సాక్ష్యం లేకండా.. చంద్రబాబు ఆరోపిస్తున్నారు.

## వైసిపికి మరో బిగ్ షాక్

**పార్టీని వీడుతున్నట్లు మాజీమంత్రి పార్థసారథి ప్రకటన**

విజయవాడ,జనవరి10( ): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ...వలసలు జోరందుకుంటున్నాయి. వైసీపీలో ప్రాధాన్యత దక్కని నేతలు, టికెట్ రాని వారంతా...అధికార పార్టీకి రాం రాం అంటున్నారు. ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్సీలు సి రామచం ద్రయ్య, వంశీక్రిష్ణ యాదవ్ తో పాటు ఎమ్మెల్యేలు జగన్ కు గుడ్ బై చెప్పారు. రామచంద్రయ్య టీడీపీలో చేరగా, వంశీక్రిష్ణ యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా ఆ జాబితాలోకి మాజీ మంత్రి కొలుసు పార్థసారథి చేరారు. టీడీపీ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణ, మైలవరం నేత బొమ్మసాని సుబ్బా రావు... పార్థసారథిని కలిశారు. ఆయన కార్యాలయంలోనే వెలగ పూడి, బొమ్మసాని సుబ్బారావు... పార్థసారథితో చర్చలు జరిపారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న గుడివాడలో జరిగే రా కదలిరా బహిరంగసభలో.. .చంద్రబాబు సమక్షంలో పార్థసారథి తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి, పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారధి పార్టీ మారుతారన్న ప్రచారంతో వైసీపీ హైకమాండ్ అలెర్ట్ అయింది. ఇప్పటికే పార్థసారథితో రీజనల్ కోఆర్డినేటర్లు అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే కైలే సమావేశమై చర్చించారు. ఆ తర్వాత.. సీఎంవోకు తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ అయ్యారు. ఆ సమావేశంలో కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్యే కొడాలి నాని కూడా పాల్గొన్నారు. సారథి శిష్యుడుగా ఉన్నటువంటి కైలే ప్రస్తుతం పామర్రు ఎమ్మెల్యేగా ఉన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 12-01-2024

## యువత చైతన్యదీప్తిగా సాగాలి !

చాలామంది యువతలో ఆత్మస్థయిర్యం ఉండడం లేదు. ఉద్యోగం రాలేదనో..ప్రేమించిన అమ్మాయి కాదన్నదనో..చదవుకు డబ్బులు లేవనో..ఇలా ఆత్మన్యూనతతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చిన్నిచిన్న కారణాలతో పెద్దదైన జీవితాన్ని కోల్పోతున్నారు. ఈ ప్రపంచం విశాలమైనది. చిన్నచిన్న విషయాలకు కుంగిపోతే పెద్ద లక్ష్యాలను సాధించలేం. అలాంటి వారు వివేకానందను స్ఫూర్తిగా తీసుకో వాలి. చిన్న వయసులోనే ఎన్నో విజయాలు సాధించిన ఉదాత్తమూర్తి స్వామి వివేకానంద. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు ఆయన. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు అనురణీయం. నిర్వీర్యమై, నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టా డుతున్న యువత మేల్కోవాలి. భారత దేశంలోఎందరో మహానుభావులు అప్పుడప్పుడూ తళుక్కున మెరిసి జాతిని మేల్కొలిపారు. సమాజాన్ని రుజువర్తనలో పెట్టే ప్రయత్నాలు చేశారు. ఆ తరవాత వారి అడుగు జాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లిన వారూ ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో స్వామి వివేకానందుడు అగ్రగణ్యుడు అని చెప్పక తప్పదు. వివేకానందుడు హిందూసమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన బోధనలు ఇప్పుడు ప్రపంచ మానవాళి అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. నిరాశలో కూరుకుపోయిన నేటియువత మేల్కో వాలి. జాతిని జాగృతం చేసే బాధ్యతను తీసుకోవాల్సి ఉంది. వివేకానందుడు ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. విచ్ఛిన్న కర శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో దేశాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఇప్పుడే ఉంది. తమకోసం..తమవారి కోసం ..ఈ దేశంకోసం వారు నడుం బిగించాల్సి ఉంటుంది. దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మేరకు అడుగులు వేయాలి. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. జాతిని జాగృతం చేసి దేశ ఐక్యతకు నడుంబిగిస్తేనే ..నవశకం ఆరంభం కాగలదని గుర్తించాలి. మహాత్ముల జీవితాలను చదవి ఉత్తేజితం కావాలి. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.. అంటాడు స్వామి వివేకానంద.. ఆయన మాటలన్నీ ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచేవే. భారతదేశాన్ని చదవాలంటే వివేకానందుణ్ని చదివితే చాలు. రామకృష్ణ పరమహంస వద్ద నాలుగేళ్ల శుశ్రూషలో నరేంద్రుడు నేర్చుకున్న ఆదర్శాలే తరవాత అతడిని మహనీయుడిగా తీర్చిదిద్దాయి. సంపద సృష్టికర్తలైన శ్రామికులే ఈ దేశ ఆశాకిరణాలని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారు. 18, 19 శతాబ్దాల్లో స్తబ్ధమైన భారతీయ సమాజాన్ని మేల్కొల్పడానికి రాజారామ్ మోహన్‌రాయ్, కేశవచంద్రసేన్, దయానంద సరస్వతి సారథ్యంలో కొనసాగిన సంస్కరణోద్యమాన్ని వివేకానందుడు గొప్ప ముందడుగు వేయించాడు. అనేక ప్రాచీన చింతనా ధోరణు లను స్ఫూర్తిగా తీసుకొని స్పష్టమైన దృక్పథంతో కార్యాచరణతో జ్ఞాన విప్లవాన్ని వివేకానందుడు ఆరంభించాడు. వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం, సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవా త్మక భావాలు ఇప్పటికీ అనుసరణీయంగా ఉన్నాయి. మృత ప్రాయంగా ఉన్న వ్యవస్థకు కొత్త ఊపిరిపోసి, కొత్త నెత్తురు ఎక్కించిన పునరుజ్జీవన, జాతీయోద్యమ, విప్లవోద్యమ కేంద్ర స్థానమైన బెంగాల్ మాగాణంలో ఉద్భవించిన మేధావి వివేకానందుడు. మనిషిలో నిగూఢమై ఉన్న పరిపూర్ణ త్వాన్ని వ్యక్తం చేయించేది విద్య అని వివేకానందుడు నిర్వచించాడు. జీవితాన్ని నిర్మించడమూ, సద్గుణ సంపన్నులైన మనుషులను రూపొందించడమూ విద్య ఆశయాలుగా ఆయన పేర్కొన్నాడు. విద్యలో సమాన అవకాశాలను కల్పించిన ప్రాచీన నలంద, తక్షశిల, విక్రమశిల, వల్లభి విద్యలయాల సుసంపన్న సంప్రదాయాన్ని పునఃప్రతిష్టింప చేయాలని, ప్రభుత్వము, పౌరసమాజం విద్యను అందించడమే ప్రథమ కర్తవ్యంగా చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేశాడు. ఆ నాటి సమాజంలో వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ ప్రాసంగికతను కలిగివున్నాయి. పునరుద్ధరణవాద, తిరోగమన, విచ్ఛిన్నకర శక్తుల, సామాజిక బాధ్యత లేని పెట్టుబడి దారీ శక్తుల ప్రాబల్యంతో పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకానందుని కృషిని కొనసాగించడమే మార్గం. దేశం పరాయిపాలన నుంచి విముక్తం అయ్యాక స్వార్థ రాజకీయ శక్తుల చేతుల్లో ఓడిపోతోంది. ఈ క్రమంలో యువత బాగా ఆలోచించాలి. పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకా నందుని కృషిని కొనసాగించడమే మార్గంగా ఎంచుకోవాలి. పేదవాని కష్టంతో పైకి వచ్చిన పాలకులు.. వారి బాగోగులను పట్టించుకోవడం లేదు. ఎప్పుడో వివేకానందుడు ఇలాంటి వన్నీ తన ప్రసంగాలతో ప్రపంచాన్ని ఉర్రూత లూగించారు. ఎంతో తత్వజ్ఞానం పొందిన స్వామి వివేకానంద మనలో ఉన్న జాడ్యాన్ని తొలగించి... ఉత్తేజితం చేసి ప్రేరణ కల్పించడానికి పుట్టిన ఓ మహాయుగకర్తగా భావించాలి. ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను, ఎంతో కొంత మంచి వుంటుంది. సోదరప్రేమ గురించి ప్రసంగాలు మాని, ఆ ప్రేమను కార్యరూపంలో ప్రదర్శించండని పిలుపును ఇవ్వడమే కాదు.... ఆచరించి చూపాడు. వివేకానందుడు ప్రవచించిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమే. దరిద్ర నారాయణసేవే పరమధర్మమని వివేకానందుడు అంటారు. మానవాళికి చైతన్య దీప్తిగా స్వామి వివేకానంద విశ్వవిఖ్యాతి పొందినాడు. కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగాలపై ఆయన చేసిన రచనలు ఆత్మశక్తిని వెలికితీసే ఆయుధాలు. గాంధీలాంటి అహింసా మూర్తులకూ, సుభాష్ చంద్రబోస్, అరవింద్ ఘోష్, జతిన్‌దాస్ లాంటి అతివాదులకూ వివేకానందుడు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి బాటలో మనమెందుకు నడవకూడదన్న ఆలోచన చేయాలి. ప్రాచీన కాలపు గ్రీసులో సోక్రటీసు గొప్ప గురువు. ప్లేటో గొప్ప శిష్యుడు. గురువంటే రామకృష్ణుడు. శిష్యుడంటే వివేకానందుడు అలా ఉద్భవించారు.

## సమస్యలు పరిష్కరించకపోతే తగిన గుణపాఠం చెబుతాం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 11 డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరింది.గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట గల దీక్షా శిబిరంలో అంగన్వాడీలు వేప ఆకులు తింటూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు.ముందుగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,కొలిమిగుండ్ల మండలం యుటిఎఫ్ సీనియర్ నాయకులు సుంకన్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,మండల,పట్టణ అధ్యక్షులు పి.రామాంజనేయులు,నక్కిశ్రీకాంత్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్బి,సుమలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏస్మాను ప్రయోగించినా,విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడినా భయపడబోమని సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అంగన్వాడీల ఉద్యమం ఆకలి ఉద్యమం అని,జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆకలి విలువ తెలియదని ఎద్దేవా చేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం శోకాజ్ నోటీసులు పంపడం సిగ్గుచేటు అన్నారు.ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఆడపడుచులు నా అక్కా,చెల్లెమ్మలు నేను అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానుఅంటూ మాయ మాటలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి గారికి నెల రోజులకు పైగా వారు చేస్తున్న ఆక్రందనలు ఇప్పుడు వినిపించడం లేదా అని ప్రశ్నించారు.ఏది ఏమైనా బెదిరింపులకు భయపడబోమని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాబోవు ఎన్నికలలో అంగన్వాడీల సత్తా చాటు తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు యశోద,సుభద్ర,శ్రీలత, ఆదిలక్ష్మి,సుహాసిని,ప్రమీల, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏడాదిలో కోడిపందాలకు భరోసా

### పరోక్షంగా హామీ ఇస్తున్న నేతలు

### పోలీస్ హెచ్చరికలు బేఖాతరు



ఏలూరు,జనవరి11 : ఎన్నికల సంవత్సరం కావడంతో కోడిపందాలకు జోరు పెరగనుంది. అలాగే చూసీచూడనట్లుగా ఉండాలని నేతలు కూడా చెబుతున్నారు. పందాలకు ఢోకా లేదన్న భరోసా ఇస్తున్నారు.ఇది ఎన్నికల ఏడాది. ఏమాత్రం పందేలు వద్దన్నా ఆ పార్టీపై ప్రభావం తప్పకుండా పడుతుంది. దీంతో చూసీ చూడనట్లుగా పందేలాను కానిచ్చేలా నేతలు కూడా ప్రోత్సహిస్తున్నారు. ఈ ధైర్యంతో జిల్లాలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో బరుల ఏర్పాట్లలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. జిల్లాలో పందాల నిర్వహణకు ఎకరాకు ఇంతని రైతులుకు ముట్టచెబుతున్నారు. సంక్రాంతి పండుగ వస్తున్న నేపథ్యంలో బరులు ఏర్పాటులో నిర్వాహకులు మునిగిపోయారు. ఎన్నికల సంవత్సరం కావడంతో మనజోలికి ఎవరూ రారన్న ప్రచారం సాగుతోంది. లీడర్లే పరోక్షంగా భరోసా ఇస్తున్నారని సమాచారం. ఇందుకు సంబంధిత రైతులను ఒప్పించి వారికి ఎకరాకు రూ.10 వేలు నుంచి రూ.15 వేలు ఇస్తున్నారు. ఈ ఏడాది మరింత ఎక్కువైంది. పుష్కలంగా నీరుండే డెల్టాలో పందేలకు నిలయంగా మారిన ప్రాంతాల్లో కొన్ని భూముల్లో వరిసాగు చేయకుండా వదిలేస్తున్నారు. జిల్లాలో గతేడాది 500కు పైగా బరులు సిద్ధం చేశారు. ఒకప్పుడు ఉండి మండలం మహాదేవపట్నం, ఆకివీడులలో మాత్రమే బరులు ఉండేవి. నేడు బరులు లేని ప్రాంతాలు లేవంటే అతిశయోక్తి కాదు. గతేడాది సంక్రాంతికి ఖాళీ కనిపిస్తే చాలు బరి తయారు చేశారు. దాని చుట్టూ జూదాలే. కోడి పందేల మాటున రూ.కోట్లు చేతులు మారితే జూద క్రీడల్లో అందుకు మూడు రెట్లు చేతులు మారాయి. కోడి పందేలు కంటే కోతాట, గుండాట వంటి జూదాలను నిర్వహించుకునేందుకు వాటి నిర్వాహకులతో బరులు సిద్ధం చేస్తున్న వారు ఇప్పట్నుంచే బేరసారాలు మొదలు పెట్టారు. ఇప్పటికే గ్రామాలు, శివారు ప్రాంతాల్లో కోడిపందేలు కొనసాగుతున్నాయి. ఇవి సంక్రాంతికి నిర్వహించే ప్రధాన పోటీలకు సన్నాహకంగా జూదరులు వ్యాఖ్యానిస్తున్నారు. గతేడాది కొన్ని బరుల్లో పందేలను ప్రోత్సహిం చేలా ద్విచక్ర వాహనాలను బహుమతిగా ఇచ్చారు. జోడు పందేల్లో విజేతలకు, జూదాల్లో కొందరు బరుల నిర్వాహకులకు ద్విచక్రవాహనాలు అందజేసి సన్మానించారు. ఈ ఏడాది కారును బహుమతిగా ఇవ్వాలని డెల్టా ప్రాంతానికి చెందిన ప్రముఖులు నిర్ణయించారు. గత రెండుమూడేళ్లుగా సంక్రాంతికి భీమవరం పరిసర గ్రామాల్లో కోడిపందేల నిర్వహణ పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈసారి జిల్లాలో ఎక్కడా జరగకుండా అవసరమైన అన్ని చర్యలు చట్టపరంగా తీసుకుంటామని నివేదికలు ఇచ్చారు. దీంతో కోడిపందేలు, జూదాలు నిర్వహించకూడదని పోలీసు యంత్రాంగం పదేపదే హెచ్చరికలు జారీచేసింది. కోడిపందేల నిర్వాహకులు, కోడికత్తి కట్టే వ్యక్తులపై బైండోవర్ కేసులను ముందస్తుగా నమోదు చేసింది. తహశీల్దార్లు ఏ ప్రాంతంలో కోడిపందేల ఏర్పాట్లు జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. 144 సెక్షన్‌ను అమలులోకి తీసుకొచ్చారు. గత సంక్రాంతి పండుగ రోజుల్లో కోడిపందేలు, ఇతర జూదాలు విచ్చలవిడిగా జరిగాయని అందుకు కొందరు తహశీల్దార్లను బాధ్యులను చేస్తూ ప్రభుత్వపరంగా భూ పరిపాలన కమిషనర్ ఛార్జిమెమోలు ఇచ్చారు. దీనిపై తమ తప్పిదం ఏమిలేదని ఆటలు జరగకుండా విస్తృత ప్రచారం చేశామని.. బైండోవరు కేసులు నమోదు చేశామని తహశీల్దార్లు వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన మెమోలతో తహశీల్దార్లు మదనపడుతున్నారు. ఆటలను అడ్డుకోవాల్సిన పోలీసులకు శాఖాపరంగా పదోన్నతులు లభిస్తుంటే తమకు మాత్రం సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

## నేను పార్టీ మారను బిఆర్ఎస్ లోనే ఉంటాం

### రాజ్యసభ ఎంపీ రవిచంద్రన్



విజయ తెలంగాణ బ్యూరోనేను పార్టీ మారతానని వస్తున్న వార్తల్లో నిజం లేదని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు నేను పార్టీ మారడం అనేది కలలో కూడా జరగదని పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మంలో ఈసారి టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది అభ్యర్థిని మార్చి ఉంటే ఫలితం ఇంకోలా వచ్చేదని పార్లమెంటు ఎన్నికల్లో అలా జరగనివ్వమని ఎలాగైనా ఖమ్మం పార్లమెంటు బి.ఆర్.ఎస్ పార్టీ గెలుస్తుందని ఖమ్మంలో టిఆర్ఎస్ గెలిచేందుకు కేటీఆర్ హరీష్ రావు దృష్టి పెట్టారని కేసీఆర్ని ఓడించినందుకు ప్రజల బాధపడుతున్నారని త్వరలోనే బి ఆర్ ఎస్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని నాకు రాజ్యసభ పదవి ఇచ్చి ఆదరించిన కేసీఆర్ కేటీఆర్ ను టిఆర్ఎస్ పార్టీని వదిలి పార్టీ మారబోనని స్పష్టం చేశారు కేటీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీలో పని చేస్తానని ఎట్టి పరిస్థితులను పార్టీ మారబోనని కొంతమంది పార్టీ మారతారని అంటున్న వార్తల్లో వాస్తవం లేదని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి రజత అభయ హస్తములు సమర్పించిన డాక్టర్ సి ఆంజనేయులు




విభారె న్యూస్ జనవరి 11 కర్నూలు (జిల్లా ప్రతినిధి).ఆలయ గౌరవ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ సి. ఆంజనేయులు వారి ధర్మపత్ని చంద్రావలమ్మ దంపతులు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి రజత అభయ హస్తములు సమర్పణ చేసుకోవడం జరిగినది.అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి ప్రీతి కరముగా అష్టోత్తర శత మోదుకలతో అర్చన, విశేష పూజలు, మహా మంగళహారతి, మంత్రపుష్పము, నిర్వహించడం జరిగినదివారుస్వామివారిపూజల్లోపాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు వేద ఆశీర్వచనము స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయినారు.

## గురువారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక అలంకరణలో శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి.



విభారె న్యూస్ జనవరి 11 కౌతాళం.కౌతాళం మండలంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న (నరసింహ) స్వామి దేవాలయంలో గురువారం అమావాస్యను పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో విశేష పూజలను నిర్వహించారు. అమావాస్య సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారిని శ్రీమతి వాణి తగు ఏర్పాట్లను గావించారు.

## ఐటిఐ విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 11 డోన్ పట్టణం నందు గురువారం నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి జి వి శివారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలను సందర్శించటం జరిగినది ఇందులో భాగంగా ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో ఏర్పాటు చేయబడిన కియా నాలెడ్జ్ హబ్ లోని ల్యాబ్ లను సందర్శించి ఉభయ కర్నూలు జిల్లాలో ఎక్కడ లేనటువంటి నాణ్యతతో కూడిన ల్యాబ్స్ మన డోన్ ప్రభుత్వ ఐటిఐ కాలేజి లో కలవని ప్రశంసించారు అలాగే విద్యార్థులకు రహదారి భద్రత మరియు ప్రమాదాల నివారణ పై అవగాన కలిపించారు .18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్క విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ కు తప్పక దరఖాస్తు చేసుకోవాలని ఒఒఖీ ఎగ్జామ్ కు ప్రిపేర్ అవ్వడానికి ప్రతేక శిక్షణ కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐటిఐ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పన అవకాశాల గురించి ఆయన వివరించారు ఈ కార్యక్రమం లో డోన్ ఎంవీఐ క్రాంతికుమార్, ఐటిఐ ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## సోదరుని విజయం కోసం సోదరి గడపగడపకు ఆత్మీయ పలకరింపు

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 11 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగులనానివిజయంకోసంఆయన సోదరి అవంతిక ప్రముఖ న్యాయవాది సరితా రెడ్డి తో కలిసి గడపగడపకు వెళ్లి ఆత్మీయంగా గడపదారులను పలకరిస్తున్నారు. గురువారం పట్టణంలోని యేసునాథపురంలో ఆమె ఇంటింటికి వెళ్లి గడపదారులతో ఆత్మీయంగా మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సోదరుడు గంగుల నాని ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో చేసిన అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరించారు. వైకాపా ప్రభుత్వంలో ఆ కుటుంబానికి జరిగిన లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరలోశాసనసభకు జరిగే ఎన్నికల్లో తన సోదరుడు గంగుల నాని నీ మళ్లీ గెలిపించాలని ఆమె వారిని కోరారు. ఆమె వెంట కౌన్సిలర్లు గొట్లూ రు సుధాకర్ రెడ్డి, బాలబ్బి, మున్సి పల్ కో ఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, వైకాపా నాయకులు మాదం చెన్నయ్య, మాదం కిషోర్, కాంట్రాక్టర్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## మాకొద్దు...మేము ఉండలేం..

**దగ్గుబాటి వెంకటేశ్వరరావు అంతర్మథనం**

చీరాల, జనవరి 11, వైసీపీ నేత, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర రావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ రానివాళ్లు అందరూ అదృష్టవంతులే అని అన్నారు. బాపట్లజిల్లా కారంచేడు మండలం కుంకలమర్రులో రుద్రభూమి మహాప్రస్థానం ప్రారంభోత్సవంలో దగ్గుబాటి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ కూడా ఉన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ఎన్నికల్లో గెలవడానికి రూ.కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని దగ్గుబాటి వెంకటేశ్వర రావు చెప్పారు. గతంలో గెలిచినా సంపాదించుకొనే ప్రయత్నం చేసేవారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజలకు సేవ చేసే అవకాశం లేకుండాపోయిందని దగ్గుబాటి అభిప్రాయపడ్డారు. పార్టీకి అధిపతిగా ఉన్నవాళ్లు.. ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా రాబడిని సెంట్రలైజ్ చేసుకున్నా రని అన్నారు. మద్యం, ఇసుక రవాణా ద్వారా ఎక్కడి నుంచి డబ్బు వస్తుందో పార్టీల అధిపతులే పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే లకు ప్రజా సేవ చేసే అవకాశమే లేకుండా పోయిందని అన్నారు. ఎన్నికల్లో టికెట్లు రానివారు చాలా అదృష్టవంతులని దగ్గుబాటి వెంకటే శ్వరరావు అన్నారు. వారికి రూ.30 నుంచి రూ.40 కోట్లు మిగిలి నట్లేనని అన్నారు. వాళ్ల జీవితంలో సంపాదించుకున్న సొమ్మును ఎన్నికల్లో పెట్టేసి అనవసరంగా పిల్లల్ని రోడ్డు పాలు చేయొద్దని పిలుపు ఇచ్చారు. ఎమ్మెల్యే లుగా ఎన్నికైతే ఏదో ఒక మార్గంలో సంపాదించుకొనే పరిస్థితి.. ఖర్చు పెట్టే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఖర్చు తప్ప రాబడి అనేది ఉందని అన్నారు. ఎమ్మెల్యే గెలిచాక ఏడుస్తాడు.. ఓడినవాడు, టికెట్ లేని వాడు ముందే ఏడుస్తాడని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీ యాల్లో తాము ఇమడలేమని స్పష్టం చేశారు.

## దామలకు పొగ వివాదం

**సుత్తులతో దాడి**

ఏలూరు,పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండలో స్వల్ప వివాదం లో సినీపక్కిలో పక్కింటి కుంటుబ సభ్యులను సుత్తి,కర్రలతో చితక్కొట్టిన ఘటన వైరల్ అయింది. పెనుగొండమండలం చేఋకువాడ నగరేశ్వర కాలనీలో రెండు కుంటుంబాల మధ్య వివాదం చెలరేగింది. యర్రమంగమ్మ, బాలు ల కుటుంబాకులను సినీ పక్కిలో మరోకుటుంబం సుత్తులతో చితకబాదింది. దోమలకు పెడుతున్నపోగతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని బురిడి విజయలక్ష్మి కుటుంబానికి చెప్పారు. అగ్రహంతో బురిడి విజయలక్ష్మి, శ్రీనివాసు, బేనర్జీ, ప్రసాద్ లు రెండు కుటుంబ సభ్యులను సుత్తులతో చితకబాదారు. దాంతో బాధిత కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు.

## యువకుడి వేధింపులతో యువతి ఆత్మహత్య

నెల్లూరు,నెల్లూరు జిల్లాలోని సైదాపురం గ్రామానికి చెందిన శిరీష (17)అనే యువతి గూడూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదే గ్రామానికి చెందిన కోలా జశ్వంత్ (21) అనే యువకుడు గూడూరులో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతను శిరీషను తరచూ వేధించేవాడు. ఈ విషయం ఆమె తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో బుధవారం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. దీంతో ఇంటికి వచ్చిన శిరీష మనస్తాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

# రాయుడికి ప్లేస్ ఫిక్స్...



విజయవాడ, జనవరి 11, మాజీ క్రికెటర్ అంబటి రాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ? ను కలిశారు. ఆయనతో మూడు గంటల పాటు చర్చించారు. ఇద్దరి మధ్య తాజా రాజకీయ పరిణామాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. అంబటి రాయుడు పదిహేను రోజుల క్రితం వైఎస్ జగన్ ను కలిసి వైసీపీ కండువా కప్పుకున్నారు. కానీ కండువా కప్పుకున్న పది రోజుల్లోనే తాను రాజకీయాల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ట్వీట్ చేశారు. అయితే దానిపై పలు రకాలుగా కామెంట్స్ రావడంతో ఆయన వివరణ ఇచ్చుకున్నారు. దుబాయ్ లో జరిగే ఇంటర్నేషనల్ లీగ్ లో ఆడేందుకే రాజీనామా చేశానని ప్రకటించారు. క్రికెట్ ఆడాలంటే రాజకీయ పార్టీలలో ఉండకూడదని కూడా రాయుడు ట్వీట్ చేయడంతో ఆ వాదనకు ఇక తెరపడింది. మళ్లీ తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ? ను అంబటి రాయుడు కలవడంతో ఆయన రాజకీయాల్లో కొనసాగుతారని స్పష్టమవుతుంది. జనసేన కూడా బలమైన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగానే రాయుడిని జనసేనలోకి చేర్చుకుని ఎన్నికల బరిలోకి దించాలని యోచిస్తుంది. రాయుడిని గుంటూరు నుంచే బరిలోకి దింపడంపై జనసేన సీరియస్ గా ఆలోచిస్తుంది.

టీడీపీలో పొత్తులో భాగంగా కేవలం అసెంబ్లీ స్థానాలు మాత్రమే కాకుండా పార్లమెంటు స్థానాల్లోనూ బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని అనుకుంటుంది. ఈ నేపథ్యంలోనే జనసేన అధినేత పవన్ కల్యాణ? అంబటి రాయుడితో మూడు గంటల పాటు సమావేశమయ్యారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే రాయుడు పేరు గుంటూరు లేదా మచిలీపట్నం స్థానాలకు పరిశీలనలో ఉందని జనసేన పార్టీ నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. గుంటూరు, విజయవాడ పార్లమెంటు స్థానాలను సాధారణంగా కమ్మ సామాజికవర్గానికి చెందిన వారినే పోటీకి దింపుతారు. గుంటూరులో గల్లా జయదేవ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ అక్కడి కంటే రాయుడికి మచిలీపట్నమే సేఫ్ అని చెబుతున్నారు. అక్కడ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను అసెంబ్లీకి పంపాలన్న ప్రతిపాదనను తెలుగుదేశం పార్టీ ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని కూడా తెలుస్తోంది. దీనివల్ల మచిలీపట్నంలోని యువత మాత్రమే కాకుండా కొన్ని సామాజికవర్గాల ఓట్లు సాలిడ్ గా కూటమి అభ్యర్థులకు పడతాయని కూడా జనసేన టీడీపీ అధినేత చంద్రబాబుకు నచ్చ చెబుతుందంటున్నారుఅలాగే కర్నూలు నుంచి వైసీపీకి రాజీనామా చేసిన డాక్టర్ సంజీవ్ కుమార్ ను పార్టీలోకి తీసుకుని ఆ స్థానాన్ని కూడా రాయలసీమ నుంచి తమ ఖాతాలో వేసుకోవాలని జనసేన భావిస్తుంది. సంజీవ్ కుమార్ కూడా జనసేనలోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని సమాచారం. వైద్యుడిగా ఆయనకు ఉన్న మంచిపేరుతో పాటు చేనేత సామాజికవర్గం ఓట్లు ఆ పార్లమెంటు పరిధిలో అధికంగా ఉండటంతో కూటమికి కలిసి వస్తుందని కూడా పవన్ భావిస్తున్నారు. మచిలీపట్నం, కర్నూలు, కాకినాడ పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు పవన్ సిద్ధం చేసుకుంటున్నారు. అందుకు ధీటైన అభ్యర్థుల అన్వేషణలో ఉన్నారు. అందుకే అంబటి రాయుడిని పార్టీలోకి ఆహ్వానించారని సమాచారం. మచిలీపట్నం నియోజకవర్గం నుంచి అంబటి రాయుడు జనసేన తరుపున పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

# తిరుపతిలో దొంగ ఓట్ల పంచాయితీ

తిరుపతి, జనవరి 11,తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల రాజకీయం ఆసక్తికరంగా మారింది. తిరుపతి, చంద్రగిరిలో లక్షలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆరోపణలపై సవాళ్ల పర్వం కొనసాగుతోంది. దొంగ ఓట్లు తొలగించాలంటూ టీడీపీ ఆందోళనలు చేస్తుంటే, ఆధారాలు లేకుండా ఓటు తొలగించాలంటున్న టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలంటున్నారు వైసీపీ నేతలు.. ఒకరిపై మరొకరు పిర్యాదులతో నమోదైన కేసులు తిరుపతి జిల్లా పాలిటిక్స్ లో హీట్ ను పెంచాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడన్న స్పష్టత రాకముందే తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల వ్యవహారం తారాస్థాయి కి చేరింది. ఎన్నికల సంఘాన్ని కలిసిన టీడీపీ అధినేత చంద్రబాబు దొంగ ఓట్లపై చేసిన ఫిర్యాదులు ఆరోపణలు తిరుపతి జిల్లాలో చర్చగా మారాయి. తిరుపతి చంద్రగిరి నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు లక్షల్లో ఉన్నాయన్న చంద్రబాబు ఆరోపణలు రాజకీయ సవాళ్లకు కారణం అయ్యింది. టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం చంద్రగిరిలో లక్ష దొంగ ఓట్లు ఉన్నాయని చేసిన కామెంట్స్ కు వైసీపీ గట్టిగానే కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది.ఇందులో భాగంగానే ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొడుకు చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ మీడియా ముందుకు వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు చంద్రగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చంద్రగిరిలో లక్ష దొంగ ఓట్లు ఉన్నాయని చంద్రబాబు ఆరోపించడం తగదంటూ ఆధారాలు చూపే ప్రయత్నం చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో 2,91,734 ఓట్లు ఉంటే ఇప్పుడు 3,08,672 ఓట్లు ఉన్నాయన్నారు. 5 ఏళ్ల పెరిగిన ఓట్లు దాదాపు 16వేలు ఓట్లు మాత్రమేన్నారు. చంద్రబాబు ఆరోపించినట్లు లక్ష దొంగ ఓట్లు ఉంటే 3,91, 734 ఉండాలన్నారు. మరి చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో 3,08,672 ఓట్లు మాత్రమే ఎందుకు ఉన్నాయని ప్రశ్నించిన చంద్రగిరి వైసీపీ అభ్యర్థి మోహిత్ చంద్రబాబు ఆరోపణలపై న్యాయపోరాటం చేస్తామన్నారు.చంద్రబాబు తాత సమానులని అలాంటి వ్యక్తి వాస్తవాలు తెలుసుకోకుండా అబద్ధాలు మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. గతేడాది నవంబర్ లో కేవలం 4 రోజుల్లోనే టీడీపీకి చెందినవారు 14,200 ఓట్లు తొలగించాలని దరఖాస్తు చేశారన్నారు. ఓట్ల తొలగింపుకు సూత్రధారులు పై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే పలు పిఎస్ లో వైసీపీ ఫిర్యాదులు కూడా చేసిందన్నారు. అసత్య ఆరోపణలు, ఇప్పుడు సమాచారంతో ఫారం 7 పెట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘానికి, చంద్రగిరి అసెంబ్లీ పరిధిలోని 6 పోలీసు స్టేషన్ లలో పిర్యాదులు కూడా చేసామన్నారు అంతేకాదు చంద్రగిరి దొంగ ఓట్లపై చంద్రబాబు చేసిన ఆరోపణలను రుజువు చేస్తే రాబోయే ఎన్నికల్లో నామినేషన్ కూడా వెయ్యబోనని టీడీపీకి సవాల్ విసిరారు మోహిత్. వాస్తవాలు తెలుసుకోకుండా లక్ష దొంగ ఓట్లు ఉన్నాయని పిర్యాదు చేసిన చంద్రబాబు చేయగలరా అని ప్రశ్నించారు మోహిత్.మరో వైపు దొంగ ఓట్లు తొలగింపు, దొంగ ఓటర్ల నమోదులో సూత్రధారులైన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పోరాటం కొనసాగిస్తూనే ఉంది. రెండు రోజుల క్రితం తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ముందు చంద్రగిరి టీడీపీ ఇన్చార్జ్ పులివర్తి నాని చేపట్టిన దీక్ష ఉద్రిక్తతకు దారి తీయగా టీడీపీ జనసే ల పోరాటం కొనసాగుతోంది. ముసాయిదా ఓటరు జాబితాలో గందరగోళంగా ఉన్న మార్పులు చేర్పులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న టీడీపీ నేతలు ఆధార్ తో అనుసంధానం చేసి సమస్యకు తెరదించాలని డిమాండ్ చేస్తున్నారు.

# తూర్పులో మార్పు... తప్పదా

కాకినాడ, జనవరి 11, వైనాట్ 175 అనే నినాదంతో వ్యూహాత్మకంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేస్తోన్న వైఎస్ఆర్‌సీపీ ఇప్పటికే రెండు దశల్లో నియోజకవర్గ ఇంచార్జ్‌ల జాబితాను విడుదల చేసింది. ఈ రోజు మూడో జాబితా విడుదల విడుదల చేసే అవకాశాలున్నాయి. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. ఆశావాహులు మాత్రం వేయి కళ్లతో ఎదురు చూస్తోన్న పరిస్థితి కనిపిస్తోంది.. నాలుగు అయిదు దఫాలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం కలిగిన సీనియర్ సిట్టింగ్‌లకు సైతం ఈసారి చెమటలు పట్టిస్తోంది వైసీపీ అధిష్ఠానం.. రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అమలాపురం నియోజకవర్గం నుంచి సీనియర్ మంత్రిగా ఉన్నారు. ఈసారి విశ్వరూప్‌కు టిక్కెట్టు ఇచ్చే విషయంలోనూ ఆచితూచి అడుగేస్తోంది వైసీపీ. మూడో జాబితాలో అయినా ఖరారు అవుతుందని ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. కాకినాడ రూరల్ నుంచి మాజీ మంత్రి కురసాల కన్నబాబును ఈసారి కాకినాడ ఎంపీగా పంపిస్తారా.. లేక కాకినాడ రూరల్ కేటాయిస్తారా అన్నది ఈరోజు తేలే అవకాశం ఉంది. తుని నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న దాడిశెట్టి రాజాకే ఈసారి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. రాజోలు నుంచి రాపాక వరప్రసాద్‌కు ఇస్తారా లేక అమలాపురం ఎంపీ చింతా అనురాధను పంపిస్తారా అనేది చర్చలు జరుగుతున్నాయి. వీళ్లిద్దరి మధ్యలోకి మాజీ ఎంపీ పండుల రవీంద్రబాబు కూడా రావడంతో పోటీ ఆసక్తిగా మారింది. ముగ్గురిలో ఎవరికి అవకాశం కల్పిస్తారా అన్నది తేలాల్సి ఉంది కొవ్వూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హోం మంత్రి తానేటి వనితకే ఈసారి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించడం, నియోజకవర్గంలో ఆమె గ్రాఫ్ బాగానే ఉండడంతో ఈసారి వనితకే టిక్కెట్టు దక్కే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మండపేటలో వైసీపీకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకే పగ్గాలు ఇస్తారన్న చర్చ జరుగుతోంది. ఇక్కడ ప్రత్యామ్నాయం లేని పరిస్థితి కనిపిస్తోంది. జగ్గిరెడ్డిని కొనసాగించే ఆలోచనలోఉన్నట్లు తెలుస్తోంది. ముమ్మిడివరంలో మార్పు అనివార్యమని పొన్నాడ సతీష్‌ను ఒప్పించి ఇంకొకరికి బాధ్యతలు అప్పగిస్తారన్న చర్చ జరుగుతోంది. కాకినాడ జిల్లాలో కాకినాడ సిటీకు సంబందించి సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడికే మళ్లీ బాధ్యతలు అప్పగించబోతున్నట్టు తెలుస్తోంది. కాకినాడ రూరల్, పెద్దాపురం, తుని నియోజకవర్గాలు ఇంచార్జ్‌లను ప్రకటించాల్సి ఉండగా పెద్దాపురం మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 21 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా వీటిలో ఏడు స్థానాల్లో మాత్రమే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించారు. అదికూడా రెండో జాబితాలోనే ఈ లిస్ట్ విడుదల కాగా మూడో జాబితా కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. రాజమండ్రి సిటీ నుంచి మార్గాని భరత్, రూరల్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రామచంద్రపురం పిల్లి సూర్యప్రకాశరావు, పిఠాపురం వంగా గీత, పి.గన్నవరం విప్పర్తి వేణుగోపాల్, జగ్గంపేట తోట నరసింహం, ప్రత్తిపాడు వరుపుల సుబ్బారావు ను నియమించారు. మిగిలిన నియోజకవర్గాల్లో ఎవ్వరిని సిట్టింగ్‌లను కొనసాగిస్తారు.. లేదా మరో నియోజకవర్గానికి పంపిస్తారా.. లేక ఉద్వాసన పలుకుతారా అన్నది నేడు విడుదల కానున్న జాబితాలో క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది..

# ఫ్రీ బస్సుతో ఆర్టీసీకి వరం..

తిరుపతి, జనవరి 11, ఏపీలో బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పై సస్పెన్స్ కొనసాగుతోంది.దీనిపై పెద్ద ఎత్తున అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే మారిన పరిణామాలు నేపథ్యంలో ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ పథకం తెలంగాణలో అమలవుతోంది. అయితే ఈ పథకంతో ఏపీఎస్ఆర్టీసీకి అనూహ్యంగా ఆదాయం పెరగడం విశేషం. అంది వచ్చిన ఈ అవకాశాన్ని ఏపీఎస్ఆర్టీసీ సద్వినియోగం చేసుకుంటోంది. ప్రస్తుతానికి ఈ ఉచిత ప్రయాణం పథకాన్ని ఏపీ ప్రభుత్వం పక్కన పడేసినట్లు తెలుస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించింది. గత నెల రోజులుగా ఈ పథకం అమలవుతోంది. మహిళల నుంచి భారీ ఎత్తున ఆదరణ లభిస్తోంది. దీంతో తెలుగుదేశం పార్టీ ఉచిత ప్రయాణం హామీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. చంద్రబాబు సైతం తమ మేనిఫెస్టోలో ఈ పథకాన్ని పెట్టనున్నట్లు ప్రకటించారు. అయితే అంతకంటే ముందే అమలు చేయాలని జగన్ భావిస్తున్నారు.

# ఏపీ రాజకీయాల్లోకి అసద్...

విజయవాడ, జనవరి 11,ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఎక్కడ ఎన్నికలు జరిగినా పతంగి పార్టీని పోటీలో నిలిపేందుకు సిద్ధపడుతుంటారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నిక జరిగినా ఎంఐఎం పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతుంటారు. కానీ ఒక్క ఆంధ్రప్రదేశ్ కు మాత్రం మినహాయింపు ఇస్తున్నారు. దీనికి కారణాలపై పెద్దయెత్తున రాజకీయ చర్చ జరుగుతుంది. ఎంఐఎం ఫక్తు సామాజికవర్గాన్ని నమ్ముకుని పెట్టిన పార్టీ. తెలంగాణలోనూ ఏడు స్థానాల్లో గ్యారంటీ గెలుపు. హైదరాబాద్ పార్లమెంటు స్థానం కూడా ఎప్పుడూ దాని సొంతమే. తెలంగాణలో ఉన్న ఆ పార్టీని క్రమంగా దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు అసదుద్దీన్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. బీహార్ లో కొన్ని స్థానాల్లో గెలిచి పతంగి పార్టీ అక్కడి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుకు సమర్ధవంతంగా గండికొట్టకలిగింది. ఉత్తర్‌ప్రదేశ్ లో పోటీ చేసినా ఫలితం లేదు. గుజరాత్ లోనూ పెద్దగా కలసి రాలేదు. ఇక మహారాష?ట్రలో మాత్రం కొన్ని స్థానాల్లో గెలిచి అసెంబ్లీలో కాలుమోపింది. పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడు ఎన్నికల్లోనూ పోటీ చేసింది. వీలయితే తమతో కలసి వచ్చే పార్టీలను కలుపుకుని పోతూ బరిలోకి దింపుతూ కొన్ని పార్టీలకు ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా ముస్లిం సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తూ ఆ యా రాష్ట్రాల్లో నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. వైసీపీలో చేరుతున్నా ఏపీలో మాత్రం... అయితే ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎంఐఎం కాలుమోపలేకపోతుంది. అక్కడ ముస్లిం ఓటర్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలు కొన్ని ఉన్నాయి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, గుంటూరు తూర్పు నియోజకవర్గం, కదిరి, కర్నూలు పట్టణం వంటి స్థానాల్లో పోటీ చేసే అవకాశముంది. అయితే ఈసారి ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేస్తుందా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీలో మైనారిటీలు ఎక్కువగా వైసీపీ పక్షాన నిలుస్తున్నారు 2014, 2019 ఎన్నికల్లో అదే జరిగింది. జగన్ పార్టీ అభ్యర్థులు ముస్లిం ప్రభావితం చూపే నియోజవర్గాలలో గెలుపొందారంటే అందుకు అదే ఉదాహరణ. టీడీపీ బీజేపీతో నేరుగా పొత్తు పెట్టుకోవడంతో ఆ ఓటు బ్యాంకులో ఎక్కువ స్థానం జగన్ కైవసం చేసుకున్నారు. కానీ గత ఐదేళ్ల నుంచి ఏపీలో ఉన్న ప్రాంతీయ పార్టీలన్నీ బీజేపీకి దన్నుగానే నిలుస్తున్నాయి. పార్లమెంటు సమావేశాల్లో పెట్టే బిల్లులకు మద్దతిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసీ ఈసారి ఏపీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒవైసీ? ఏపీలో పర్యటించేది కూడా తక్కువగానే ఉంటుంది. పైగా వైఎస్ జగన్ తో అసదుద్దీన్ ఒవైసీ మంచి మిత్రుడిగా ఉంటున్నారు. ఈ సమయంలో ఎంఐఎం అధినేత పోటీ చేసి వైసీపీ అనుకూల ఓట్లు చీల్చనున్నారా? లేక మౌనంగా ఉంటారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద పతంగి పార్టీ ఏపీ ఎన్నికల్లో పాల్గొంటుందా? లేదా? అన్న దానిపై అసదుద్దీన్ మాత్రమే స్పష్టం చేయాల్సి ఉంది.

# పాపం ..వంశీ సీటు చిరిగిపోయిందే...

విజయవాడ, జనవరి 11, వైసీపీ తన అభ్యర్థులను ప్రకటించే పనిలో ఉంది. ఇప్పటికే రెండు జాబితాలను విడుదల చేసిన వైసీపీ అధినాయకత్వం మూడో జాబితాను కూడా సిద్ధం చేసింది. అయితే రెండు జాబితాల్లో దాదాపు 38 మంది స్థానాల్లో కొత్తవారిని ఇన్‌ఛార్జులుగా నియమించారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీకి అనుకూలురుగా మారిపోయారు. వారు నేరుగా పార్టీలో చేరకపోయినా అధికార పార్టీ మద్దతుదారులుగా ఉన్నారు. అయితే వీరిలో ఇప్పటికే ఒకరికి టిక్కెట్ ను నిరాకరిస్తూ వైసీపీ అధినాయకత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో మిగిలిన స్థానాలపై కూడా కొన్ని అనుమానాలు బయలుదేరాయి. టీడీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచిన చీరాల నుంచి కరణం బలరామకృష్ణమూర్తి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి మద్దాలి గిరి, గన్నవరం నుంచి వల్లభనేని వంశీ, విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి వాసుపల్లి గణేష్ కుమార్ లు వైసీపీ మద్దతుదారులుగా నిలిచారు. వీరిలో గుంటూరు పశ్చిమ నుంచి వైసీపీ అధినాయకత్వం మద్దాలి గిరిని తప్పించింది. ఆయన స్థానంలో మంత్రి విడదల రజనిని ఇన్‌ఛార్జిగా నియమించింది. దీంతో మిగిలిన వారి పరిస్థితి ఏంటన్న చర్చ జరుగుతుంది. అయితే చీరాల నుంచి కరణం బలరాం కుటుంబానికే టిక్కెట్ దక్కుతుందని చెబుతున్నారు. అలాగే వాసుపల్లి గణేశ్‌కు కూడా టిక్కెట్ లభిస్తుందన్న అంచనాలు ఉన్నాయి. కానీ గన్నవరం నుంచి వల్లభనేని వంశీని తప్పిస్తారన్న ప్రచారం మాత్రం జోరుగా సాగుతుంది. ఎందుకంటే ఇప్పటికే పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే పార్ధసారధిని గన్నవరం వెళ్లాలని వైసీపీ నాయకత్వం కోరినట్లు వార్తలు వస్తున్నాయి. అంటే వల్లభనేని వంశీని గన్నవరం తప్పించడానికే పార్టీ హైకమాండ్ సిద్ధమయినట్లేనా? అన్న అనుమానాలు బయలుదేరాయి. అయితే పార్ధసారధి మాత్రం గన్నవరం వెళ్లేందుకు సుతారమూ ఇష్టపడటం లేదు. దీంతో గన్నవరం పెద్దగా ఫోకస్ కాకపోయినా వల్లభనేని వంశీకి తిరిగి టిక్కెట్ ఇస్తే వైసీపీ నుంచి ఈసారి జరిగే ఎన్నికల్లో గెలవడం కష్టమని సర్వేలు కూడా చెబుతున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీ స్థానంలో ఎవరికి టిక్కెట్ ఇస్తారన్న చర్చ జరుగుతుంది. వల్లభనేని వంశీ గన్నవరం నుంచి రెండుసార్లు టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో ఆయనకు తక్కువ మెజారిటీ మాత్రమే వచ్చింది. అక్కడ గత ఎన్నికలలో పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు టీడీపీలోకి వెళ్లి అక్కడ ఇన్‌ఛార్జి పదవిని చేపట్టారు. అంటే యార్లగడ్డను గన్నవరంలో వైసీపీ అభ్యర్థి ఎదుర్కొనాల్సి ఉంటుంది. కానీ వైసీపీలో దుట్టా రామచంద్రరావు కూడా వల్లభనేని వంశీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీని పూర్తిగా పక్కన పెడతారా? లేక ఆయనకు మరొక సీటును కేటాయిస్తారా? అన్న దానిపై కూడా చర్చ జరుగుతుంది. పెనమలూరు నుంచి వల్లభనేని వంశీని పోటీ చేయించాలన్న ఆలోచనలో జగన్ ఉన్నట్లు కూడా ఒక వాదన వినిపిస్తుంది. మొత్తం మీద గన్నవరం సీటు మాత్రం వంశీకి గల్లంతయినట్లేనన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.



## జుమ్మాలదిన్నే దేవర పండగలో తెలుగు తమ్ముళ్లు సందడి..



కోసిగి,జనవరి 11(విభారె న్యూస్) మండల పరిధిలోని జుమ్మాలదీన్నే గ్రామంలో జరిగిన దేవర పండగలో తెలుగు తమ్ముళ్లు సందడి భారీగా కనిపించింది. జిల్లా తెలుగదేశం పార్టీ అధ్యక్షులుగా జుమ్మాలదిన్నె గ్రామ నివాసి అయిన బిటి నాయుడు సారథ్యం వహిస్తుండడంతో బిటి నాయుడు ఆహ్వానం మేరకు జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జుమ్మాల దీన్నేలో జరుగుచున్న దేవర పండగకుహాజరై గ్రామ దేవతలను దర్శించుకుని బీటి నాయుడుకు ప్రత్యేక సన్మానం చేశారు.ఇందులో భాగంగా తిక్కరెడ్డి వర్గం బీటీ నాయుడును కలిసి ఘనంగా సన్మానించి గ్రామ దేవతలను దర్శించుకోవడం జరిగింది అలాగే బీసీ నాయకుల వర్గం కూడా జిల్లా అధ్యక్షులును కలిసి ఘనంగా సన్మానించి దేవరపండుగలో పాల్గొనడం జరిగింది బిటి నాయుడు సొంత గ్రామమైన జుమ్మాల దిన్నెలో ఎక్కడ చూసినా పసుపు కండవాలు దర్శనమిచ్చాయి. కాగా రాష్ట్రంలో త్వరలోనే సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాకు పార్టీ అధ్యక్షులుగా ఉన్న బిటి నాయుడు సొంత గ్రామంలో దేవర పండగ జరుగుచున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు కదిలి వచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం బీసీ నాయకులు గోతలదొడ్డి ఉల్లిగయ్య, ముత్తిరెడ్డి, రామిరెడ్డి, మాధవరం రాఘవేంద్ర రెడ్డి, కోసిగి నర్సారెడ్డి, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా లో కొట్టుకున్నారు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 11-. ఆడుదాం ఆంధ్ర కాస్త కొట్టుకుందాం రంధ్రా అంటూ రణరంగమైంది. నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆటగాళ్లు ఘెరంగా కొట్టుకున్నారు. గోస్పాడు లో ఆడుదాం ఆంధ్ర పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇరు జట్లు మద్య వాగ్వివాదం చెలరేగింది ఇది కాస్త గొడవకు దారితీసింది దీంతో ఆటగాళ్లు కుర్చీలతో ఒకరినొకరు ఘెరంగా కొట్టుకున్నారు .గోస్పాడు ,కాండ్లపల్లె జట్ల మధ్య జరిగిన కబడ్డీ మ్యాచ్ లో ఒక జట్టు రైడర్ పై దాడి జరగడంతో రెండు జట్ల క్రీడాకారులు పిచ్ పైనే కొట్టుకున్నారు.రెఫరీలు గా వాలంటీర్ లు ఏమీ చేయలేక చోద్యం చూశారు. చివరకు పోలీసుల రంగ ప్రవేశంతో గొడవ సద్దుమణిగింది.

## పట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 11-పట్టణంలో గురువారం వన్ టౌన్ నుండి షాలిమార్ మసీదు వరకు 26 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్ లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము అధికారం లో వచ్చిన తర్వాత నంద్యాల ఓల్డ్ టౌన్ రూపురేఖలను మార్చామని, ప్రత్యేకంగా దృష్టి సారించి అన్ని వార్డులలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరించి నిర్లక్ష్యానికి గురి చేశారని తెలిపారు. వై ఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఓల్డ్ టౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపెడుతున్నామన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, కౌన్సిలర్స్ సాదిక్ భాష ,కలం భాష ,ఆరిఫ్ నాయక్, తబ్రీజ్, కోఆప్షన్ సభ్యులు సలాం ముల్లా, పడగండ్ల సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ మునయ్య, నాగరాజు, మరియు వార్డు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముగ్గుల పోటీలు

### శిల్పాసహకార్ మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ నాగినిరవిసింగారెడ్డి






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 11-శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ మరియు మాజీ మంత్రి శిల్పా మోహన్రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానం డా.వైఎస్సార్ కళ్యాణమండపంలో మహిళలకు ముగ్గల పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలను శిల్పా సహకార్ మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ రవిసింగారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో మహిళలు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటుతూ చుక్కలతో వివిధ రంగవల్లులతో అద్భుతంగా ముగ్గులను వేశారు. ముగ్గులు అందరి ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో ఉత్తమంగా వేసిన ముగ్గులను న్యాయనిర్ణేతలు ఎంపిక చేసి వారికి నగదు బహుమతులను నాగిని రవిసింగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మొదటి బహుమతిగా 15వేలు, రెండవ బహుమతిగా 10వేలు, మూడవ బహుమతి 5వేలు, 25 సాధారణ బహుమతులు, అలాగే పాల్గొన్న ప్రతి వారికి ఆకర్షనీయమైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వేసిన సాంప్రదాయ నృత్యాలు అందరిని అలరించారు. ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి సంక్రాంతి విశిష్టత గురించి తెలియజేశారు. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ మహిళా సభ్యురాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న తోడు 14,763 మంది లబ్ధిదారులకు రూ.31.55 లక్షలు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 11-జగనన్న తోడు పథకం కింద జిల్లాలో మొత్తం 14,763 మంది లబ్ధిదారులకు రూ. 31.55 లక్షల రుణాల పంపిణీ, 14,142 మంది లబ్ధిదారులకు రూ. 14.96 కోట్ల వడ్డీని రీయింబర్స్మెంట్ ద్వారా లబ్ధిదారులకు జమ చేశామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హబీబుల్లా, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి లబ్దిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహూల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారుల కష్టాలు తీర్చేందుకు జగనన్న తోడు పథకం క్రింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ రియంబర్స్మెంట్ కింద 14,142 మంది లబ్ధిదారులకు రూ. 14.96 కోట్ల వడ్డీని జమ చేశామన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 1712 మంది లబ్ధిదారులకు రు. 3.56 లక్షలు, బనగానపల్లిలో 1939 మందికి రు. 3.88 లక్షలు, డోన్ లో 2539 మందికి రు. 5.61 లక్షలు, నందికొట్కూర్ లో 3014 మందికి రు. 6.90 లక్షలు, నంద్యాలలో 2576 మందికి రు. 5.02 లక్షలు, పాణ్యంలో 844 మందికి రు. 1.58 లక్షలు, శ్రీశైలంలో 2139 మందికి రు. 4.97 లక్షలు, వెరసి మొత్తం 14.763.మంది లబ్ధిదారులకు 13.55 లక్షల జమ చేయడం జరిగిందన్నారు .అనంతరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు, తదితరులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

## స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 11 డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజ్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి తంగామని కి ఘనంగా సన్మానించి స్వామి వివేకానంద చిత్రపటంను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఈ నాగరాజు మాట్లాడుతూ జనవరి 12వ తేదీ స్వామి వారి జయంతి సందర్భంగా 12వ తేదీ నుండిస్వామివారి వారోత్సవాలను గత 29 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం జరుపుతున్నామని, 1996 సంవత్సరంలో డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘమును ఏర్పాటు చేసినప్పటి నుండి స్వచ్ఛందంగా వినియోగదారుల హక్కులు పరిరక్షణ పై వినియోగదారులను చైతన్యవంతులను చేయుచున్నామనీ స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు ఉత్తమ ఉద్యోగులకు స్వామి వారి మెమొంటు అందజేయుచున్నాము అందులో భాగంగా డోన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ కి చిత్రపటాలు అందజేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం గౌరవ అధ్యక్షులు మల్లికార్జున స్వామి వారు హాజరయ్యారు.

## జీవో వచ్చాకే సమ్మె పూర్తిస్థాయి విరమణ...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 11 మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై జీవోలు వచ్చాకే పూర్తిస్థాయిలో సమ్మె విరమణ ఉంటుందని ప్రస్తుతానికి సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ఇబ్బందులను అదేవిధంగా ప్రభుత్వ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయని సిఐటియు జిల్లా కార్యదర్శి టి. శివరాం అన్నారు.గురువారం వేకువ జామున డోన్ మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో మాట్లాడుతూ వారికి వివరించారు. 16 రోజులు గా శాంతియుతంగా సమ్మెను కొనసాగించిన మున్సిపల్ కార్మికులకు, మద్దతుగా నిలిచిన ప్రజా సంఘాల నాయకు లకు, వివిధ పార్టీల నాయకుల కు, మున్సిపల్ అధికారు లకు, మీడియా మిత్రుల కు,పోలీస్ అధికారులకు సిబ్బంది కి,పుర ప్రజలకు పేరుపే రునా సిఐటియు తరఫున ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్.నాగరాజు.




విభారె న్యూస్ జనవరి 11 కర్నూలు (జిల్లా ప్రతినిధి).జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ని మర్యాదపూర్వకరంగా కలిసిన అడిషనల్ ఎస్పీ. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా ఎన్. నాగరాజు బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన నూతన అడిషనల్ ఎస్పీ జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.నాగరాజు గురించిస్వస్థలం తిరుపతి.1989 లో ఎస్ ఐ హోదాలో పోలీస్ శాఖలో చేరారు.ఎస్సై గా...ఎక్కువ కాలం కడప జిల్లాల లోని పలు ప్రాంతాల్లో పని చేశారు. 2000 సంవత్సరంలో సీఐగా పదోన్నతి పొందారు. సిఐగా కడప,ప్రకాశం జిల్లాలో పని చేశారు. 2011 లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. డీఎస్పీగా. సిఐడి హైదరాబాద్,తాడి పత్రి, ఎసిబి వైయస్సార్ కడప, ప్రకాశం జిల్లా దర్శి , జమ్ముల మడుగు లో పనిచేశారు.ప్రస్తుతం వైయస్సార్ కడప జిల్లా, జమ్ములమడుగులో డిఎస్పీ గా పని చేస్తూ ఇటీవల అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పై బదిలీ అయి కర్నూలు జిల్లా కు అడిషనల్ ఎస్పీగా వచ్చారు.బాధ్యతలు చేపట్టిన అడిషనల్ ఎస్పీని పలువురు పోలీసు అధికారులు ,డిపిఓ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

## పిడిఎస్యు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..








విభారె న్యూస్ జనవరి 11 ఎమ్మిగనూరు.పి డి ఎస్ యు నూతన సంవత్సర క్యాలెండర్ 2024,ఉమ్మడి కర్నూలు జిల్లా పలు విద్యా అధికారులు మరియు విద్యా సంస్థల అధినేతలు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు,టిడిపి మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి,ప్రముఖ సామాజికవేత్తల్క్లౌడ్ రాజు అన్న,ఎం ఆర్ ఓ ఆంజనేయులు వారి సిబ్బంది చేతులు మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.

## గురువారం అమావాస్య సందర్భంగా చండీ హోమం ఘనంగా జరిగినది.





విభారె న్యూస్ జనవరి 11 కర్నూలు (జిల్లా ప్రతినిధి).శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానము నందు శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి ఆశీర్వాదంతో లోక కళ్యాణార్థనీ అమావాస్య సందర్బంగా నవగ్రహ,లక్ష్మీ గణపతి,మూల మంత్ర సహిత చండీహోమం విశేషంగా జరిగినది. ఇందులో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగినది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190